స్త్రీత్వంలో మాతృత్వం మూడమని వేదాలు శాసించాయి. ప్రాణికంతకమైన ప్రపంచమంతా సృష్టి స్వరూపిణియైన స్త్రీమూర్తి శక్తితోనే జీవిస్తోందని శాస్త్రాలన్నీ నిర్దేశించాయి. కాని మనుషులు మాత్రం వేదాలు వల్లిస్తూ, శాస్త్రాలు చర్చిస్తూ, స్త్రీ గౌరవంపై చిన్నచూపే విసిరేస్తున్నారు! మంచితనం కరుడుగట్టి, మానవత్వంతో సేద కందిరి, ప్రపంచంలో మంచిని తప్ప మరి దేన్నీ చూడని స్నిగ్ధమంగళ స్నేహమయైన ఒక స్త్రీమూర్తి జీవితం, చిత్రంగా ఒక యువకుని జీవితంతో ముడిపెట్టుకొని, విషాదంతో అతన్ని లాలించి పాలించింది. ఇది కథ కాదు, కల్పనా కాదు; వినండి, నివేదిస్తా!

* * *

ఆ మహానగర వీధుల్లో విచిత్రమైన పేదరికానికి అలవాటుపడ్డ ఒక యువకుడు జీర్ణమైన మలిన వస్త్రాలతో, చెరిగి గాలికి చిందులాడుతూన్న తలవెంట్రుకలతో, కళాహీనమైన ముఖంచుట్టూ వున్న చిన్న మొలక గడ్డంతో, సభ్యత చెడి సంస్కారహీనమైన శరీరంతో, ఇటూ అటూ తూలుతూ నడుస్తున్నాడు. మిట్టమధ్యాహ్నం నడిమింట నడయాడుతున్న ప్రచండ మార్తాండుడు ప్రళయ కాలాగ్ని కీలలను ప్రపంచంపై విసురుతున్నాడు. చెవులు చిల్లులు పడేట్టు కేకలేస్తూ పెద్ద మోటార్లూ, చిన్న కార్లూ, నిర్విరామంగా పరుగెడుతున్నాయి. అనంతవాయువులో అగ్నికుండాలను దాచి, మనుషులనేకాక, మంటనీ మింటినీ కౌగిలిస్తూ వడగాడ్పులు వీస్తున్నాయి. కింద కాళ్ళు కాలిపోతూంటే, పైన నెత్తిమాడిపోతోంటే కూడా గతిలేని చైతన్యరహితంగా సాగుతూన్న శరీరాన్ని మెల్లిగా కదిలిస్తూ, పేవ్‌మెంటుమీద నడుస్తున్నాడా యువకుడు. గతం గాయంచేస్తే, వర్తమానం బాధపెడుతూంది; భవిష్యత్తు భయంకర విషాదాన్ని సృష్టిస్తోంది. అతని అంతరాత్మలో, సభ్యత తెలియని సమాజం, సంస్కారంలేని మానవులూ, విషాదంతో వేడుకలాడే విధి,...యిన్ని ప్రతికూలశక్తులు యేకమై అతని జీవిత చరిత్రను పవిత్రత ప్రక్కనుంచి బైటికి లాగేశాయి! అమాయకమైన అతని హృదయాంతరాళంలో అగ్నిగోళం పగిలి, ఆశయాలనూ, ఆశలనూ, కాల్చి మసిచేస్తున్నది. అతనిబాధ చెప్పుకుని, ఆదరణ సంపాయించుకునేందుకు అపురెవ్వరూ లేరట. అందుకే అశరీరవాణితోనే నాతో మొర పెట్టుకున్నాడు. అడుగో! శూన్యంలో సత్యాన్ని వెదుకుతూ, చూపుల్లో కన్నీళ్ళ కాలువలు పారిస్తూ, అనంత విజ్ఞానాన్ని ఆదర్శాకారంకింద దాచుకుని, ప్రపంచానికంతా పిచ్చివాడులా కనిపిస్తూ ఎలా తిరుగుతున్నాడో చూడండి! అతని జీవన 'జ్యోతి' యింకో అరఘంటలో ఆరిపోతూంది. ఈ లోపలే అతని శిధిల చరిత్రను మీ చెవుల్లో పడవేయడం సమంజసం.

## 'సంజీవని'

* * *

అతని పేరు బాబు నిజమైన పేరుతో నిమిత్తం లేదుగాని. ప్రపంచాన్నంత పవిత్రం చెయ్యగల ఒక పునీతస్త్రీ ముద్దుటగా పిలుచుకునే ముద్దుపేరది. ఆమె పేరు జ్యోతి. చీకటితెరలో చిక్కుకుని, అజ్ఞానగుహల్లో అల్లాడుతూన్న దీనమానవులకు, దివ్యకాంతిని ప్రసాదించేందుకు భగవంతుడు మనుషులమధ్య ఆమెను 'జ్యోతీరూపం'గా ప్రవేశపెట్టాడు. కాని, నీతి దూరమైన లోకం, నీచనికృష్టమైన అజ్ఞానం, భగవంతుని నిరక్ష్యంచేసి జ్యోతిలో పవిత్ర తేజస్సును చూడలేని గుడ్డితనాన్ని కొని తెచ్చుకున్నాయి. విలువైన వస్తువుపై చులకనభావం సృష్టి ఎందుకు కల్పిస్తుందో ఊహించలేము.

జ్యోతి కాంతిశ్రేణిలోని కాంతిరేఖలు బాబుకళ్ళ నీళ్ళతో ఆడుకుని, అలసి అనంతంలోకి అంతర్హితమయ్యాయి. అతని అనురాగానికి ప్రతిగా ఆమె ప్రసాదించిన అమృతభాండం పగిలి, బద్దలై పరియలు పరియలైపోయింది. ఏ విషాదానికి విలపించని బాబు ధీరహృదయం జ్యోతి తిరోధానంతో విలవిల లాడిపోయింది.

తెలుగుదేశంలో ఒకచిన్న పల్లెటూరిలో సామాన్య రైతుకుటుంబంలో జన్మించింది జ్యోతి. చిన్నతనంనుంచి భూతదయ ఆమెలో నందనోద్యానవనంలో కల్పలతలా ఎదిగింది. పవిత్రత ఆమె ప్రతిపరమాణువులో మంగళాయమానంగా మలచింది సౌజన్యం, సౌశీల్యం, ఆమెగా మూర్తీభవించాయి... విధి వెక్కిరిస్తే. కాలచక్రపు కడగంటి చూపులు ఆ కుటుంబంపై కాలకూటవిషాన్ని కక్కేస్తే, నిరుపేదజీవనంతో నీరసిస్తున్న జ్యోతి తల్లిదండ్రులు జీవనోపాధికోసం పదారేళ్ళ పసిమి యౌవనంతో సౌందర్యానికి స్థాయిని సంపాదిస్తున్న నవయౌవనమంగళాంగిని—జ్యోతిని తీసుకొని మహానగరం చేరారు. అమ్మాయి అందాన్ని, తెలివినీ, సినిమాజీవుల చేతుల్లో పెట్టేస్తే ఉత్తుంగడింతమని ఎవరో హితోపదేశం చేశారట వాళ్ళకు!

* * *

కళ అంటే జ్యోతికి చిన్నప్పట్నుంచీ అపరిమితమైన ఆదరం, ఆసక్తి, సంగీత సాహిత్యాల్లో కూడా చక్కగా కృషి చేసింది. ప్రపంచం—అంగలో సినిమా ప్రపంచమంటే యేలాంటిదో యేమీ తెలియని స్థితిలో తల్లిదండ్రుల కోరిక మేరకు జ్యోతి సినిమాల్లో వేషాలు వెయ్యడానికి అంగీకరించింది.

మహానగరం చేరిన కొన్నిరోజుల్లోనే సినిమా స్త్రీకి శీలసంరక్షణ దుస్సాధ్యమని గ్రహించింది జ్యోతి. అది నీతితో పూతపూసుకుని, నీచత్వంతో నిండిన దుర్వ్యాపారంగా తెలుసుకుంది. ఆమెలోని పవిత్రత ఆ అమాయికను అపాయమార్గాన్నుంచి ప్రక్కకు తిప్పింది. ఆమెలోని సౌశీల్యం ఆ పంకిలంనుంచి బైటికి రప్పించింది. కళలంటే భగవంతుని కమనీయ స్వరూపాలని ఆమె గాఢవిశ్వాసం. నీతిబాహ్యమైన క్షుద్రత్వానికి కట్టుబడిన కళామతల్లికి కన్నీటితో అభిషేకం చేసింది. తల్లిదండ్రులూ, శ్రేయస్కాములనీ చెప్పుకు తిరిగేవాళ్లూ ఎందరు చెప్పినా సినిమాల్లో వేషం వెయ్యనంది.

ఇరవైయేళ్ళయినా నిండని ఆమె యౌవన మాధుర్యంచుట్టూ ప్రపంచాన్నంతా పాలించగల మాతృత్వమాంగల్యం నవనవో


★ డిస్మెంసాల్
కుసుమ, బహిష్టునొప్పులకు
అద్భుతముగాపనిచేయును
వివరములకు — AGENTS
R.K.BROTHERS
4/27. RAJAHMUNDRY.

స్వేచ్ఛంగా వనరెత్తింది. క్రూరమైన కాంతితో, బుసలుకొడుతూ పరుషకఠోరమైన పురుషలోకం పడగవిప్పి ఆమెచుట్టూ తిరిగేందుకు సిద్ధమైంది. ఆమె లోకంమీద అమృతబిందువుల్ని చిలికిస్తే, లోకం ఆమెమీద విషకుంభాలను కుమ్మరించింది! మనుషుల్ని ఆమె ప్రేమిస్తే, మనుషులు ఆమెను ద్వేషించారు. ఎందుకో? ఎవరైనా చెప్పగలరా? చెప్పితే వినగలరా?

*　　　*　　　*

ఒక రోజు సాయంత్రం-సంధ్యాదేవి, జాజిపందిరిచాటునుంచి కాంతిసందేశాన్ని వినిపిస్తూంటే, పుస్తకం చేత్తో పట్టుకొని యోగనిద్రలో వున్న విశ్వకన్యలా అరమోడ్పు కళ్ళతో ఆలోచిస్తూ మల్లెపొదల ప్రక్కగా కూర్చునివుంది జ్యోతి. పరిసరాలూ, ప్రదేశాలూ, ఆమెలో వికటాట్టహాసం చేస్తూ కల్లోలాన్ని లేకెత్తిస్తున్నాయి. ఎంత ఆలోచించినా జీవితమంటే అర్థం కాలేదు ఆమెకు. తనలో అందంవుంది, కళవుంది; ఈ అందాన్నీ, కళనూ, గౌరవంగా వినియోగించుకునే వ్యక్తులేరు. సంపాదించి పెట్టలేదని ఇంటో అందరికీ దిగులు. పాపం! తనమీద యెంతో ఆశపెట్టుకున్న తల్లిదండ్రులకు తనేమీ సహాయం చేయలేకపోతూంది. ఈ సినిమా వ్యవహారం ఇంత రొచ్చుతో పెరుకున్న వ్యాపారమని తెలిసే వుంటే, ఇంటినుంచి కదిలేదేకాదు. సినిమాలో నీతిగా బ్రతికేవాళ్ళున్నా చెడిపోయినవాళ్ళకిందే లెక్కకడుతుంది లోకం. తన్ను గురించి తన గ్రామం, తనచుట్టూ తిరుగుతూన్న మనుషులూ, ఎలాంటి సంకుచిత భావాలతో వున్నారో తనకు తెలుసు. ఏపాపిష్ఠి పని చెయ్యకుండానే సంఘం తనమీద అవినీతి ముద్రల్ని వేయడానికి ఎదురుచూస్తోంది. జీవన్మరణ సమస్యలో చిత్రమైన యీ జీవితాన్ని పవిత్రంగా గడపడం ఎట్లాగ? తనలో లలితకళలన్నీ పాపానికి భయపడి, ప్రక్కకి తొలగి పారిపోతున్నాయి ఒక్క సాహిత్యం తప్ప తనకేది గౌరవప్రదమైన కళగా కనిపించడంలేదు. తనలో సాహిత్య తృష్ణ ఇంతగా ప్రబలడానికీ, బలంగా తన జీవితంపై సౌశీల్యాన్ని సత్యనిష్ఠనూ నాటించడానికీ కారణమాతడు బాబు!

*　　　*　　　*

హఠాత్తుగా జ్యోతి ఆలోచన బాబుమీదికి మళ్ళి, సుఖగంభీరమైన మానవఘోషతో చలించిపోయింది 'ఈ విచిత్ర కావ్యంలో బాబా! నే వుంటే'—అనుకుంది మనస్సులో. తనజీవితంలో బాబు చూపే మహోన్నత ప్రేమకు విశిష్టమైన విలువ నిచ్చింది. ఆ ప్రేమ ఏమిటో ఆమెకూ అర్థంకాదు! అతనికీ అర్థంకాదు! సినిమాల్లో వేషాలు వేసుకోయే రోజుల్లో - తనువ్రాసిన ఒక పుస్తకాన్ని చదివి తన్ను చూడడానికి మద్రాసుకొచ్చాడు బాబు. సాహితీపరులు చాలామంది తనకు పరిచయమయ్యారు కాని, బాబులాగా హృదయంలో నిలిచినవాళ్ళులేరు. పుస్తకాలనుగురించి, కవిత్వాన్నిగురించి, ప్రపంచాన్ని గురించి, ఆరోజు సంభాషణ సాగిపోయింది. ఆ సంభాషణలోనే నిర్మలమైన యిద్దరి మనోమందిరాలలో ప్రేమదేవత చేయెత్తి దీవించింది. భౌతిక బంధములకూ, క్షణికలోలతకూ, ఉన్మాద పరవశతకూ, అతీతమైన ఆధ్యాత్మిక ప్రేమ అనంతమై వాళ్ళలో పొంగిపోయింది. అంతే - తెలుగుదేశాన్నుంచి వారానికోసారి వచ్చి తన్ను చూసి తన పాదాలతో ఆదుకొని పోతూండేవాడు. విద్యాధికుడూ, ఉన్నత వంశీకుడూ, నిశేషించి వయసులో తనకన్నా ఒకటిరెండు సంవత్సరాలు పెద్దవాడూ అయిన బాబు తనపాదాలను నుదుటికి సోకించుకోవడంవల్ల తనకు బాధకలిగినా, అతని చిత్తశుద్ధిని చూసి ఏమీ అనలేకపోయేది తను. 'నాలో ఏం చూసి యీ పిచ్చిపని చేస్తావయ్యా?' అని తను ఒకసారి అడిగితే 'చాలామంది మాతృశ్రీలను చూసి' అని సమాధానం చెప్పాడు బాబు. ఈమాట తనచెవుల్లో అప్పటినుంచి అమృతబిందువుల్ని చిలికిస్తూనేవుంది. ఇంట్లో ఎవరేమనుకుంటారో అనే సందేహంకూడా లేకుండా ఎప్పుడిష్టమైతే అప్పుడు తన పాదాలమీద వ్రాలి కాళ్ళను కౌగలించుకుంటాడు. ఇంత పవిత్రమూర్తిపై ప్రపంచం పాపాన్ని రుద్ది



"చాటుమాట"

—చిత్రకారుడు: యం. డి. నెల్సన్]

# ★ కన్నీరు ★

పోతూంటే, అన్నబాధ విపరీతమైతే ఆ బాధను తట్టుకోలేక తన పాదాలనీడలో తల దాచుకుంటాడట. ఎంత పిచ్చివాడు తన బాబు!...ఈమధ్య బాబు జీవితం కూడా అనుకోని పరిణామానికి అంకితమైంది. చదువుల్లో, డిగ్రీల్లో యేమీలేదని చదువు మానేశాడు. పెళ్లి విషయంలో పెద్దవాళ్లకూ, తనకూ మధ్య పెద్ద గొడవలు జరిగాయనీ, అశాంతిని భరించలేక ఎక్కడికో వెళ్లిపోతున్నాననీ, నెల రోజుల క్రితం జాబు రాశాడు బాబు. ఎక్కడున్నాడో! ఏం చేస్తున్నాడో! చిన్న వయస్సులోనే మహోత్కృష్టమైన కవితా సరస్వతి అతని చేయిపట్టింది! మనుషుల్ని నమ్మడంతప్ప, మరేమీ చేతగాని తనలాగే, తనబాబూ జీవితసమస్యలో చిక్కుకొని ఎక్కడో దిక్కులేని వాడిలా తిరుగుతున్నాడేమో! తమ యిద్దరిలోవున్న కళాకనీచానికి దగరగా రాలేకపోవడంవల్ల, నిరుపయోగంగా మరుగుపడి పోతోంది. ఇంట్లో జరుగుబాట్లూ, యేమీ సంపాదించడం లేదనే ఈ సదింపులూ, ఇవేవీ లేకుండా తనబాబు తన దగరవుండి ఇదరూ అలా సాహిత్య రసపిపాసలో లీనమైపోతే ఆహా ఎంత సంతోషంగా గడుస్తుంది జీవితం! పెళ్లిచేసుకొని, పిల్లల్ని కనాలనే వాంఛ తనలో ఉదయించనేలేదు. వేయిపసిపాపల పెట్టుతనబాబు–తన పాదాలమీద వ్రాలి నిద్రపోయే తన గారాబు 'బాబి' లేడూ? 'బాబీ!' అని ముద్దుగా కేకేస్తే, తక్షణం కాలివేళ్ల ముందు వ్రాలేవాడు! ఇప్పుడెక్కడున్నాడని కేకేస్తుంది?...'బాబీ'-! కళ్లనిళ్లు చీర కుచ్చిళ్లపై కారి పోతూంటే, కరుణా విహ్వలంగా, జాలిగా, తనలో తనే గొణుక్కుంది!

* * *

'ఓ....' అన్న పసివాడి గొంతూ, పదధ్వనీ వినిపించి తలెత్తి చూసింది. మల్లె పొదల సందుల్లోంచి రెండు పవిత్రహస్తాలు దీనంగా వొణుకుతూ వొచ్చి జ్యోతి రెండు పాదాలనూ – పట్టుకున్నాయి! బాబు!! తన పిలుపుకోసం ప్రతి పరమాణువులో సూక్ష్మరూపం ధరించి వున్నాడా? ఆ ద్రికౌనందంలో అక్కిరిబిక్కిరవుతూ చేతుల వైపు చూసింది. ఉంగరం ధరించే వ్రేలూ, వాచీ కట్టుకునే మణికట్టు, తెల్లని గీరలతో, ఒకప్పుడు ఈ వ్రేలు వుంగరం పెట్టుకునేదనీ, ఈ చేయి వాచీ కట్టుకొనేదనీ సూచిస్తున్నాయి. ఈ చేతులు చూడడానికే ఇంతగా పాలిపోయి వున్నాయి– మనిషెంత మారిపోయాడో అనుకుంది. మల్లెపొదల ప్రక్కకు తిరిగి చేతుల్తో గ్రుచ్చి ఎత్తుకుని దగ్గరగా కూర్చోబెట్టుకుంది బాబును.

"ఎక్కడెక్కడ తిరిగొచ్చావు నాయనా!"

"ఎక్కడెక్కడ నీ ప్రేమ కనిపిస్తుందో అని లోకమంతా వెదికి వొచ్చాను."

"ఎక్కడ కనిపించిందేం?"

"ఇందుగల దందు లేదని చెప్పగలనా? ఎక్కడబడితే అక్కడే..."

ఇద్దరి నవ్వులకూ జాజిపందిరిమీది చిలుకలు లేచి పరుగెత్తాయి. విషాద సమయాల్లో కూడా విడువలేనివింత హాస్యం వాళ్లిద్దరి జీవితాల్లో ఒక ప్రత్యేక విశేషం.

"ఇలా అయ్యావేం బాబూ? చిన్న చిన్న గృహ కల్లోలాలకు కలతపడి, గోరంతను కొండంత చేసుకుంటె ఎలా? నీజాడ తెలీక ఇంటిదగ్గర ఎంత గాభరా పడుతున్నారో!"

"ఇంతకంటే మంచిమాటలేం దొరకలేదా?"

"దొరికినాయి. లే—ముందు స్నానం చేదువుగాని. పూజ అయింతర్వాత నీతో చాలా విశేషాలు చెప్పాలి" అంటూ లేచింది జ్యోతి.

బాబుకూడా ఆమె ననుసరించాడు.


* * *

నెల రోజులు గడిచాయి. ఈ నెల రోజుల్లో బాబు సాన్నిహిత్యంతో జ్యోతి మానసికంగా మార్పు సాధించి, కాంతి దీపిని తన చుట్టూ ప్రసరించుకుంటోంది. ఈ నెల రోజుల్నుంచీ, సినిమాల్లో వేషాలు వెయ్యమని అడగడానికొచ్చేవాళ్ళూ, అభిమానం చూపించడానికొచ్చేవాళ్ళూ, రకంకాల మనుషులు, రకరకాల మనసుల్తో ఆ యింటి గుమ్మం ఎక్కుతున్నారు; దిగుతున్నారు. ఒక్కరితోనైనా మాటాడకుండా, అసలు కనిపించకుండానే పంపించింది అందర్నీ.

వేళకు పూజ ముగించుకోవడం, సంస్కృతం, ఆంగ్లము, తెలుగు భాషలోని తత్వశాస్త్రాలనూ, ధార్మిక గ్రంథాలనూ, బాబు చదువుతూంటే వినడం; ఈ రెండు కార్యకలాపాలతోనే రోజంతా వెళ్ళబుచ్చడం ఆమెకు పరిపాటైపోయింది. అలా చదువుతూ, అర్థాలు చెప్తూ, ఆమె పాదాలపై నుదురు సోకించుకుంటూ ప్రపంచాన్నే మర్చిపోవడం బాబుకు అలవాటైంది. మరికొన్ని రోజులు గడిచాయి. ఒకరోజు కొన్ని గొంతుకలు రహస్యంగా మాట్లాడుకొంటూంటే బాబు చెవులు ఆ మాటలు విని—మనస్సును బాధపెటినయి. వాళ్ళ సంభాషణలోని సారాంశం తనకూ సబబుగానే తోచింది. అవును మరి. ప్రేమిస్తూ, జ్యోతికి బైటి బాధలేవీ లేకుండా చూసుకోవాలిగాని, అస్తమానం ఆ పుస్తకాలు చదవడం, ఆ కాళ్ళు పట్టుకోవడం, వీటివల్ల ప్రయోజనమేమిటి? జ్యోతిని కలతపెట్టే కష్టాలు ఇంటి విషయాలే. ఇంట్లో కావాలిసినంత డబ్బు తెచ్చిపడేస్తే, ఇతరమైన చింతలేమీ వుండవు. తను డబ్బు సంపాయించాలి. సంపాయించి తన జ్యోతి భవిష్యతును భద్రం చెయ్యాలి... తను డబ్బు సంపాదనకు ప్రారంభించాలంటే, మనస్సును ముందు సగం చంపుకోవాలి. సినిమాలకు కవిత్వం వ్రాసి సంపా

(55-వ పేజి చూడండి)


PAKCO
పాకో
స్లో-స్పీడ్, కోల్డు స్టార్టింగ్
క్రూడ్ ఆయిలు ఇంజనులు
-: ప్రత్యేక లక్షణములు :-
* పనిచేయ ప్రారంభించుట తేలిక
* తక్కువ ఇందన ఖర్చు తక్కువ
* క్రమమైన నడక
* దిట్టమైన నిర్మాణం
* ఎక్కువ మన్నిక
* అద్భుతంగా పనిచేయును
* బాస్క్ ఫ్యూయల్ ఇంజక్షన్ పరికములు



మద్రాసు రాష్ట్రం, ఆంధ్ర, మైసూరు, తిరువాన్కూరు, కొచ్చిన్, హైద్రాబాద రాష్ట్రములకు ఏజెంట్లు:
K. S. Shivji & Co.,
తంతి: "LAMP" - (స్థాపితం: 1903,) - ఫోన్: 8617.
Post Box No. 5, 178-79 బ్రాడ్వే, మద్రాసు-1.

"ఉద్యోగం వదిలేశాను" అన్నాడు మళ్ళీ.

"అంతమంచి ఉద్యోగమా?"

నా ఆశ్చర్యాన్ని వెలిబుచ్చకుండా ఉండలేకపోయాను.

"అసలుకథ చెపుతాను పద"

ఇద్దరం పక్కనున్న టీసెంటరుకి నడిచాం. కుర్రవాని రెండు కోల్డ్ టీ తెమ్మని చెప్పి గిరి మొదలుపెట్టాడు.

"ఇదంతా కమలపని. కరూర్ టూర్నమెంటు తన్ని బాగా కదిపినట్టుంది. ఆడిన్నర్ రాత్రి నా ఆటపరించి స్నేహితులు పొగిడారు. జ్ఞాపకం ఉందా?"

"ఉంది" అన్నాను.

"అప్పటినుంచీ నా ఆట వృధా పోనివ్వకూడదని ఒకటేపట్టు. మద్రాసులో వ్యాపారం పెట్టి, టెన్నిస్ ఆడమని తన ఉద్దేశం"

"డబ్బు?"

"తండ్రి ఉన్నాడుగా!"

"తండ్రి డబ్బుతో వ్యాపారం పెట్టమందా కమల?" నా చెవులు నేనే నమ్మలేకపోయాను.

"ఆశ్చర్యంగా లేదూ. ఆయన సొమ్ము దమ్మిడీ అయినా ముట్టనన్నది. ఇప్పుడు తనే వెళ్ళి డబ్బు అడిగింది."

"అకస్మాత్తుగా ఎందుకు మనసు మార్చుకుంది?"

"నా టెన్నిస్ కోసం. నేనే వింబిలన్ ఛాంపియన్ అవుతాననుకొంటుంది." సంతృప్తిగా నవ్వాడు గిరి.

కమల అలా అనుకోడం లేదనీ తనకి పోటీగా గిరిని ఆకర్షిస్తూవచ్చిన టెన్నిస్ లో అతని అసమర్థత నిరూపించడంకోసం కరడుగట్టిన ద్వేషాన్ని సహితం మర్చిపోయి తండ్రిపంచ చేరిందనీ నేను గ్రహించాను. కాని నా స్నేహితుడికి చెప్పడానికి నోరు రాలేదు. ★

# కన్నీరు

(10-వ పేజీ తరువాయి)

యించగలడు. కాని, అక్కడ జరిగే తంతును తను భరించలేడే! ఎవరిలో చూసినా, సంస్కారహీనతే కనిపిస్తుందే! ఇంతకుముందు తన్ను సినిమాలకు వ్రాయమని అడిగిన వాళ్లను కలుసుకొని పనిచేస్తానని చెప్పాడు బాబు; కాని, వాళ్లు జ్యోతి విషయంలో అవినీతి చూపబోయేసరికి లేచి వచ్చెయ్యడం జరిగింది. అప్పటినుంచీ ఎందరికి విరోధి అయినాడో, ఎన్ని విషమ పరిస్థితులలో చిక్కుపడి పోయాడో అతనికే తెలియాలి. ఒకసారి సినిమాలకు వ్రాసి వ్రాసికొత్త పెద్దపేరు గడించుకున్న ఒక కవిరాయుడు బాబును తటస్థమయ్యాడు. బాబు కవితా కౌశల్యానికి అతని కన్ను కుట్టింది. తనతో కలిసి ప్రస్తుతం పనిచెయ్యమని కోరాడు. బాబు సమ్మతించాడు. మరుసటి రోజే ఆ కవికీ బాబుకూ చెడిపోయింది!

"ఏమండీ? మీరు అక్కడే వున్నారు గదా? ఆ యింటికి కొందరో వొచ్చి పోతూంటారు. ఆ అమ్మాయితో నన్ను గురించి కాస్త..." అని అసహ్యంగా నవ్వుతూన్న అతన్ని మొహం వాచేట్టు పెట్టి బైటికి నడిచాడు బాబు. ఎన్ని రకాల మనుషులనో చూశాడు. అందరూ బైట తెల్లగా లోపల నల్లగా కనిపించారు అతనికి!

మీరాబాయిని మించిన భక్తురాలికి, సీతమ్మతో సాటి అనిపించే శీలవతికి, ప్రపంచమిచ్చే గౌరవం ఇదా? ఏ అర్ధరాత్రో కాలభైరవుడై పాపాత్ములందర్నీ భస్మం చెయ్యాలని ఆలోచిస్తాడు, పిచ్చిబాబు! ఇక డబ్బు సంపాదించలేడు. ఇంటో వాళ్లను సంతృప్తిపరచలేడు. తన జ్యోతిని జాగ్రత్తగా కాపాడుకోలేడు... ఈ దిగులుతో బాబు దినదినానికీ క్షీణుడు కావడం గ్రహించింది జ్యోతి. తన జీవితంతో ఇంతగా బంధం పెట్టుకోకుండా, ఇంటికి వెళ్ళి సుఖంగా వుండమంది ఒక రోజు బాబును. 'నిన్ను విడిచి ఎలా బ్రతకమంటావు? నువ్వు లేకుంటే నాచుట్టూ చీకటి కమ్ముకుంటుది. ఏమైనా అనుగాని నన్ను విడిచివెళ్ళు అనొద్దమ్మా' అన్నాడు బాబు జ్యోతి పాదాలను కన్నీళ్ళతో కడుగుతూ. ఆమె మాత్రం ఏం చేస్తుంది?

"ఈ పవిత్రతకూ – ఈ ప్రపంచానికీ పడదు. మీ ఇద్దరిలో కానికి తగరు. తండ్రి కొడుకునూ, తల్లి కూతుర్నీ, అర్థం చేసుకోలేని ఈ లోకంలో ఇరవై యేళ్ళ యౌవనంలో వున్న మీ ఇద్దరిలో మాతాపుత్రభావం నిలిచిందంటే నమ్మతారా నవ్వుతారు? గాని" అని ఒక స్నేహితురాలు చెప్పిన మాట బాబు జీవితంలో శాశ్వతంగా నిజమై పోయింది. అమరుసటి రోజు – అజ్ఞానంతో మాలిన్యాన్ని కక్కుతూన్న గొంతుకలు రహస్యంగా మాట్లాడుకోవడం మళ్ళీ బాబు చెవులపడింది. అలా వినడం అనుచితమైనా తన పేరు రావడంతో విని తీరాలనుకున్నాడు.

"ఇదేందో ప్రేమంటమ్మా! లోకంలో ఎక్కడా లేని ప్రేమ! ఆకాశ్ళే పట్టుకుంటాడో, ఇంకా ఎక్కడెక్కడ పట్టుకుంటాడో – అతి స్నేహమైనా అంటే ఆయమ్మ వారు అగ్గయిపోతుంది" అని ఒక గొంతు గొణిగితే,

"అంతగా ఇది వుంటే, యెందుకూ పనికిరాని వానితో యెందుకూ! కావాలనుకుంటే చీకటిపడేసరికి కో అంటే కోటి మంది సుముఖంముందు వాలరూ? మీకే దరిద్రమా వుండను' అని ఇంకో గొంతు విపులంగా వ్యాఖ్యానించింది.

కళ్ళారా చూస్తూ, ఒక పవిత్రమూర్తిపై నిష్కారణ నిందల్ని రుద్దుతూన్న వాళ్లను చిత్రవధ చేద్దామన్నంత కోపం వచ్చింది బాబుకు. ఇంతేనా? లోకంలో నీతికి చోటే లేదా? ఈ పాపిష్ఠి పూవులు ప్రసరించేందుకు తావులే లేవా?... కారిపోని కన్నీళ్లను జాలిగా వోదారుస్తూ, తన తలి పాదాలపై శాశ్వతంగా కాంతి కౌగిలిపరిచి, పద్యశిక్షామని పూజాగదిలోకి కెళ్లాడు. దేవి విగ్రహం ముందు సాష్టాంగంగా మోకరిలిన తనతల్లిని, తన జీవనజ్యోతిని జ్యోతిని చూడగానే అతని బాధంతా బైటకుబికింది. నిల్చున్నవాడు నిల్చున్నట్లే, ఆమె కాళ్లమీద వ్రాలిపోయాడు. కాలివేళ్ల సందులో చిన్న కాగితం ముక్క! తీసి చదివాడు......

"బాబూ! యీ లోకానికి మనం తగం నాయనా! నువ్వేం విన్నావో నేనూ అదే విన్నా. అందుకే అందర్నీ విడిచి, నిన్ను యేడిపించి, వెళ్లుతున్నాను. ఇష్టముంటే సువ్వూరా'...

ఆ జాబు చదివి బాబు ఏడవలేదు. అతని మనస్సు తృప్తిగా శ్వాసవిడిచింది. ఆమె పాదాలను మళ్ళీ మళ్లీ కళ్లకద్దుకున్నాడు. ఇంతలో ఇంటిల్లిపాదీ వొచ్చి దేవతల గడినంతటినీ రాగాలాపనలతో నింపేస్తున్నారు. వినపు మరకలంటుకున్న వెండి కుంకుమభరిణ తన్ను ప్రబోధిస్తూ జ్యోతి చేతిలో ఇంకా మెరుస్తూనే వుంది! విషాదం వెనక్కి పారిపోతూంటే, ధైర్యం ముందు నడుస్తూ దారిచూపిస్తూంటే, జ్యోతిలేని ఆ చీకటిగృహాన్ని విడిచిపెట్టి బైటికొచ్చాడు.

* * *

బైటంతా అతనికి జ్యోతిస్వరూపమే కనిపిస్తూంది. నేను మీకీ కథ చెప్తూ అతన్ని మర్చిపొయ్యానే. అయ్యో! ఏడీ? ఎక్కడా! అదుగో...సముద్రతీరంలో నిర్వికారంగా నడుస్తున్నాడు. 'బాబూ!'... అవును. నా పిలుపు వినబడదు అతనికి. ఆకాశంనుండి అతని తల్లి 'బాబీ!' అని పిలుస్తోంది. ఆ పిలుపు తప్ప యింకేమీ వినబడదు, అతని చెవులకు. ఆ చదువు, ఆ జ్ఞానం, ఆ ప్రేమ, అన్నీ అతని 'అమ్మ' కోసమే వెళుతున్నాయి. ★


హైదరాబాద్ పోలిటెక్నిక్ రాఫిల్
ఆంధ్రా గ॥ అనుమతించబడినది.
పోస్టేజీతో సహా టిక్కెట్లు రూ 1-15 న॥ పై॥
చేతే మాకు M. O. పంపండి.
ఆంధ్రప్రదేశ్‌లో ఏజంటు:
బొగవరపు సోమేశ్వరరావు,
కాకినాడ (తూ॥ గో॥)